దైవజ్ఞ శ్రీ పి. గిరిరాజు సిద్ధాంతి M.A., (Astrology) M.A., (Eng. Litt)

డా॥ పి. అరవింద్ M.A., (Astrology) గార్లచే గణించబడిన

ఓం శ్రీ పరాశర జ్యోతిష్య వాస్తు నిలయం వారి 2016-2017

# " శ్రీ దుర్ముఖి నామ సం॥ర రాశి ఫలితాలు "

మీకు ఉచితంగా అందిస్తున్న వారు



శ్రీ పి. గిరిరాజు సిద్ధాంతి
M.A., (Astrology) M.A., (Eng. Litt)



డా॥ పి. అరవింద్
M.A., (Astrology)

www.oursubhakaryam.com



# 2016-2017 శ్రీ దుర్ముఖి నామ సంవత్సర కన్యా రాశి రాశి ఫలితాలు



**ఆదాయం:14 రాజపూజ్యం : 02 వ్యయం : 11 అవమానం : 06**

మీ జన్మనక్షత్రం ఉత్తర 2,3,4పా॥ హస్త 1,2,3,4 పా॥ చిత్త 1,2 పా॥లలో ఒకటి అయిన మీది కన్యా రాశి అగును.

మీ పేరులోని మొదటి అక్షరం "టో,పా,పీ,పూ,షం,ణా,ఠా,పె,పో" అను అక్షరములలో ఒకటి అయినచో మీది కన్యారాశి.

శ్రీ దుర్ముఖి నామ సంవత్సరంలో కన్యారాశి వారికి మిశ్రమ ఫలితాలు ఏర్పడును. సంపూర్ణ ఆయుర్భాగ్యములు ఏర్పడినను, విశేష ధనవ్యయం చేయ వలసివచ్చును. సంవత్సర ప్రారంభం నుండి 11-8-2016 వరకూ గురువు అనుకూలమైన ఫలితాలు ఇవ్వడు. కొద్దిపాటి ఆరోగ్య సమస్యలను, గృహ విషయాలలో ఆందోళన కలిగించును. 11-8-2016 తదుపరి అంతా చక్కటి ఫలితములను కలిగించును. సంపూర్ణ ఆయుర్ధాగ్యమలు ప్రసాదించును.

సంవత్సరం అంతయూ శని యోగించడు. విద్యార్థులకు సామాన్య ఫలితములనే కలిగించును. ఆశించిన రంగంలోనికి ప్రవేశం కొరకు శ్రమించ వలెను. పిత్రార్జితం లేదా వారసత్వపరంగా లభించిన సంపద వ్యయమగును.

రాహువు సంవత్సరమంతయూ అపరిమితమైన ఖర్చు చేయవలసిన పరిస్థితులను కలిగించును. కేతువు మాత్రం భూ/గృహ సంపద ఏర్పాటుచేయును.

**దోషములు - శాంతులు :**

⇨ అర్ధ అష్టమ శని ప్రభావ నిర్మూలన కొరకు శనికి శాంతి జపము జరుపవలెను.

**1. చైత్రమాసం : (8 ఏప్రియల్ 2016 నుండి 6 మే 2016 వరకూ)**

ఈ మాసంలో తీవ్ర ఒడిదుడుకులు ఎదుర్కొందురు. చిన్న చిన్న పనులకు కూడా తీవ్రస్థాయిలో శ్రమించవలెను. ధనాదాయం సామాన్యం. ప్రత్యర్థులు అధికమగును. కళత్ర అనారోగ్యం బాధించును. మాస మధ్యమున పేరు ప్రతిష్ఠలు లభ్యమవుతాయి. ఉద్యోగ ప్రాప్తికి శ్రమించవలెను.

ఈ మాసంలో ఉత్తరా నక్షత్రీకులకు ఏప్రియల్ 24, మే 5 తేదీలు మంచివికావు. హస్తా నక్షత్రీకులకు ఏప్రియల్ 8, 17, 27 తేదీలు మంచివికావు. చిత్తా నక్షత్రీకులకు ఏప్రియల్ 9, 16, 28, మే 5 తేదీలు మంచివి కావు.

**2. వైశాఖమాసం : (7 మే 2016 నుండి 5 జూన్ 2016 వరకూ)**

ఈ మాసంలో అవాంతరములు ఎదురైననూ పనులు పూర్తి చేయగలరు. వ్యాపార రంగంలోని వారికి ఆదాయం బాగుండును. ఉద్యోగ జీవనంలోని వారికి పై అధికారులతో పరిచయం, గుర్తింపు లభిస్తాయి. శుభకార్యములకు హాజరు అవుదురు. సంతాన ప్రయత్నాలు ఫలించును. ఆర్థిక లావాదేవీలు మొత్తం మీద అనుకూలంగానే ఉండును.

ఈ మాసంలో ఉత్తరా నక్షత్రీకులకు మే 21, 23, 30 తేదీలు మంచివికావు. హస్తా నక్షత్రీకులకు మే 12, 14, 24 తేదీలు మంచివికావు. చిత్తా నక్షత్రీకులకు మే 13, 23 జూన్ 1 తేదీలు మంచివి కావు.

**3. జ్యేష్ఠమాసం : (6 జూన్ 2016 నుండి 4 జూలై 2016 వరకూ)**

ఈ మాసంలో గౌరవప్రదమైన కార్యక్రమాలలో పాల్గొనెదరు. కుటుంబంలో మీ చేతిపై సమస్యలు పరిష్కారమగును. ధనాదాయం పెరుగును. ప్రభుత్వ రంగంలో ఉపాధి కోసం ప్రయత్నించుటకు ఇది అనువైన కాలం. శుభ సంకేతాలు అందును. భవిష్యత్ నిర్ణయాలకు

C Copy rights reserved with www.oursubhakaryam.com

We can provide your horoscope as a "Horoscope prediction Book". It's not a computerized print out. It will be calculated & written manually along with having phone conversation with sri sidhanthi garu for doubts clarification. You can contact us for vaastu analysis reports, for match compatibility reports, personalized subha muhurtams. We can suggest & perform astrological remedial procedures in a proper way for all kind of jataka doshams. For more details mail to oursubhakaryam@yahoo.com or visit www.oursubhakaryam.com



శ్రీ పి. గిరిరాజు సిద్ధాంతి
M.A., (Astrology) M.A., (Eng. Litt)



డా॥ పి. అరవింద్
M.A., (Astrology)



ఇది మంచి సమయం.

ఈ మాసంలో ఉత్తరా నక్షత్రీకులకు జూన్ 17, 19, 28 తేదీలు మంచివికావు. హస్తా నక్షత్రీకులకు జూన్ 8, 10, 18, 20 తేదీలు మంచివికావు. చిత్తా నక్షత్రీకులకు జూన్ 11, 19, 22, 28 జూలై 3 తేదీలు మంచివి కావు.

**4. ఆషాఢమాసం : (5 జూలై 2016 నుండి 2 ఆగష్టు 2016 వరకూ)**

ఈ మాసం మిశ్రమ ఫలితాలను కలిగించును. ధనాదాయం సామాన్యం కెరీర్ పరంగా అభద్రతా భావం ఎదుర్కొందురు. ఆలస్యంగానైనా వాస్తవాలను గ్రహించి కుటుంబ సభ్యులతో బంధాన్ని మెరుగుపర్చుకొందురు. విదేశీయానాలకు, దూర ప్రయాణాలకు మార్గం సుగమం అవును. మాసాంతంలో విందూ వినోదాలలో పాల్గొనెదరు.

ఈ మాసంలో ఉత్తరా నక్షత్రీకులకు జూలై 5, 7, 14 తేదీలు మంచివికావు. హస్తా నక్షత్రీకులకు జూలై 8, 15, 25, 27 తేదీలు మంచివికావు. చిత్తా నక్షత్రీకులకు జూలై 7, 9, 27, ఆగష్టు 2 తేదీలు మంచివి కావు.

**5. శ్రావణమాసం : (3 ఆగష్టు 2016 నుండి 1 సెప్టెంబరు 2016 వరకూ)**

ఈ మాసం మంచి ఫలితాలను కలిగించదు. అంతటా ఆందోళనాపూరిత వాతావరణం ఏర్పడును. తగాదాలు ఏర్పడును. తక్కువ స్థాయి వ్యక్తులతో పరిచయాలు, వారి సహాయం పొందవలసిన పరిస్థితులు ఏర్పడును. ఆదాయం సామాన్యం. వ్యాపార రంగంలో నష్టములు సంభవించును. ఆరోగ్యపరంగా కూడా జాగ్రత్త అవసరం.

ఈ మాసంలో ఉత్తరా నక్షత్రీకులకు ఆగష్టు 3, 11, 22 తేదీలు మంచివికావు. హస్తా నక్షత్రీకులకు ఆగష్టు 5, 12, 14, 21 తేదీలు మంచివికావు. చిత్తా నక్షత్రీకులకు ఆగష్టు 13, 15, 22, 24 తేదీలు మంచివి కావు.

**6. భాద్రపదమాసం : (2 సెప్టెంబరు 2016 నుండి 30 సెప్టెంబరు 2016 వరకూ)**

ఈ మాసం కొద్దిపాటి అనుకూలమైన ఫలితాలను కలిగించును. ఉన్నది ఉన్నట్లుగా మాట్లాడుట వలన కోరి కష్టాలను ఏర్పరచుకొందురు. సంతాన అనారోగ్యత బాధించును. ఆదాయం పెరుగును. స్థిరమైన నిర్ణయాలు తీసుకొనుటలో విఫలమగుదురు. నిల్వధనం ఉపయోగించి భూమి లేదా గృహమును ఏర్పాటు చేసుకొను అవకాశం కలదు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశములు ఏర్పడును. పుణ్యక్షేత్ర సందర్శన చేయుదురు.

ఈ మాసంలో ఉత్తరా నక్షత్రీకులకు సెప్టెంబరు 6, 9, 18 తేదీలు మంచివికావు. హస్తా నక్షత్రీకులకు సెప్టెంబరు 8,10,18,20 తేదీలు మంచివి కావు. చిత్తా నక్షత్రీకులకు సెప్టెంబరు 2, 9, 11, 18 తేదీలు మంచివికావు.

**7. ఆశ్వీయుజమాసం : (1 అక్టోబరు 2016 నుండి 30 అక్టోబరు 2016 వరకూ)**

గురు గ్రహం వలన ఈ మాసంలో అనుకూల ఫలితాలు పొందెదురు. ఆర్థిక పరమైన లాభములు ఏర్పడును. విదేశీయులతో మైత్రి బంధములు ఏర్పడును. నూతన జీవన మార్గములు ఏర్పరచుకొందురు. మీ వలన మీ భాతృవర్గం లాభపడును. విద్యార్థులకు ఇది మంచి ఫలితాలను కలిగించు కాలం. అవివాహితులు వివాహ ప్రయత్నాలు ఫలించును. తార్కికంగా ఆలోచించెదరు.

ఈ మాసంలో ఉత్తరా నక్షత్రీకులకు అక్టోబరు 4, 7, 16 తేదీలు మంచివికావు. హస్తా నక్షత్రీకులకు అక్టోబరు 6,8,14,17 తేదీలు మంచివికావు. చిత్తా నక్షత్రీకులకు అక్టోబరు 7, 9, 24, 26 తేదీలు మంచివికావు

**8. కార్తీకమాసం : (31 అక్టోబరు 2016 నుండి 29 నవంబరు 2016 వరకూ)**

ఈ మాసంలో ఆదాయం కంటే వ్యయం అధికంగా ఏర్పడును. వృధా వ్యయం చేయుదురు. అనవసరమైన విషయాలకై మీ శక్తిని


C Copy rights reserved with www.oursubhakaryam.com

We can provide your horoscope as a "Horoscope prediction Book". It's not a computerized print out. It will be calculated & written manually along with having phone conversation with sri sidhanthi garu for doubts clarification. You can contact us for vaastu analysis reports, for match compatibility reports, personalized subha muhurtams. We can suggest & perform astrological remedial procedures in a proper way for all kind of jataka doshams. For more details mail to oursubhakaryam@yahoo.com or visit www.oursubhakaryam.com

ఉపయోగిస్తారు. ఆర్థిక నష్టములు పొందు సూచన. కుటుంబ పెద్దల ఆరోగ్య సమస్యలు బాధించును. లక్ష్యాలకు చేరువగా ఉన్న కార్యములు అవాంతరములను పొందుట జరుగును. స్పెక్యులేషన్ లాభించును.

ఈ మాసంలో ఉత్తరా నక్షత్రీకులకు నవంబరు 10, 12 తేదీలు మంచివికావు. హస్తా నక్షత్రీకులకు నవంబరు 2, 4, 11, 13 తేదీలు మంచివికావు. చిత్తా నక్షత్రీకులకు నవంబరు 5, 12, 20 తేదీలు మంచివికావు

**9. మార్గశిరమాసం : (30 నవంబరు 2016 నుండి 29 డిశెంబరు 2016 వరకూ)**

ఈ మాసంలో అవివాహితుల వివాహ ప్రయత్నాలు విజయం పొందును. కోర్టు పరిధిలోని కేసులు అనుకూలంగా ముగియును. ధనవ్యయం అధికం. ఆదాయం సామాన్యం. బంధు వర్గముల కలయిక, మిత్రుల తోడ్పాటు లభించును. మాసాంతంలో చిరకాల కోరికలు కొన్ని నెరవేరును.

ఈ మాసంలో ఉత్తరా నక్షత్రీకులకు డిశెంబరు 9, 18, 25 తేదీలు మంచివికావు. హస్తా నక్షత్రీకులకు డిశెంబరు 1, 8, 10, 27 తేదీలు మంచివికావు. చిత్తా నక్షత్రీకులకు నవంబరు 30, డిశెంబరు 2, 9, 11, 29 తేదీలు మంచివికావు

**10. పుష్యమాసం : (30 డిశెంబరు 2016 నుండి 28 జనవరి 2017 వరకూ)**

ఈ మాసంలో సంతోషకరమైన కుటుంబ వాతావరణం ఏర్పడును. మాస ప్రారంభంలో అనారోగ్యం బాధించును. గృహంలో నూతన మార్పులు ఏర్పడును. వ్యాపార వ్యవహారాదులలో నిరాశ పూరిత వాతావరణం ఏర్పడును. నూతన ప్రయత్నాలు విఫలం అగును. నిరుద్యోగుల ఉద్యోగ ప్రయత్నాలు జయమగును. ఆకస్మిక ప్రయాణాలు చేయవలసిరావచ్చును.

ఈ మాసంలో ఉత్తరా నక్షత్రీకులకు జనవరి 11, 22, 24 తేదీలు మంచివికావు. హస్తా నక్షత్రీకులకు జనవరి 5, 7, 13 తేదీలు మంచివికావు. చిత్తా నక్షత్రీకులకు జనవరి 6, 8, 16, 26 తేదీలు మంచివికావు

**11. మాఘమాసం : (29 జనవరి 2017 నుండి 26 ఫిబ్రవరి 2017 వరకూ)**

ఈ మాసంలో స్థిరాస్థి సంబంధమైన లాభం ఏర్పడును. వ్యక్తిగతంగా గౌరవ హాని ఏర్పడును. పై అధికారుల వలన చిక్కులు, చేస్తూ ఉన్న ఉద్యోగంలో మార్పులు, బంధు వర్గంలో వ్యతిరేకత పొందెదరు. రావలసిన ధనం సమయానికి అందును. ఈ మాసంలో ప్రధమ సంతానానికి ఆరోగ్య సమస్యలు ఏర్పడును.

ఈ మాసంలో ఉత్తరా నక్షత్రీకులకు ఫిబ్రవరి 10, 18, 20 తేదీలు మంచివికావు. హస్తా నక్షత్రీకులకు ఫిబ్రవరి 3, 9, 11, 21 తేదీలు మంచివికావు. చిత్తా నక్షత్రీకులకు జనవరి 31, ఫిబ్రవరి 2, 11, 24 తేదీలు మంచివికావు.

**12. ఫాల్గుణమాసం : (27 ఫిబ్రవరి 2017 నుండి 28 మార్చి 2017 వరకూ)**

ఈ మాసంలో ఆశించిన ధనం చేతికి వచ్చును. ధన సమస్యలు కొంత తొలగును. వ్యాపారంలో ఆశించిన శుభ ఫలితములు ఏర్పడును. సంతాన లేమి దంపతుల సంతాన ప్రయత్నాలు ఫలించును. కుటుంబ సభ్యులతో విహార యాత్రలు, నూతన వస్తువుల అమరిక ఏర్పడును.

ఈ మాసంలో ఉత్తరా నక్షత్రీకులకు మార్చి 2, 8, 10, 19 తేదీలు మంచివికావు. హస్తా నక్షత్రీకులకు మార్చి 4, 13, 22 తేదీలు మంచివికావు. చిత్తా నక్షత్రీకులకు మార్చి 3, 10, 12, 26 తేదీలు మంచివికావు.

**శుభం**


C Copy rights reserved with www.oursubhakaryam.com

We can provide your horoscope as a "Horoscope prediction Book". It's not a computerized print out. It will be calculated & written manually along with having phone conversation with sri sidhanthi garu for doubts clarification. You can contact us for vaastu analysis reports, for match compatibility reports, personalized subha muhurtams. We can suggest & perform astrological remedial procedures in a proper way for all kind of jataka doshams. For more details mail to oursubhakaryam@yahoo.com or visit www.oursubhakaryam.com